رئاسة الشؤون الدينية
بالمسجد الحرام والمسجد النبوي

بَيَانُ كُفْرِ وَضَلَالِ مَنْ زَعَمَ أَنَّهُ يَجُوزُ لِأَحَدٍ الخُرُوجُ مِنْ شَرِيعَةِ مُحَمَّدٍ ﷺ

తెలుగు | تلغو

# ఎవరికైనా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క షరీఅత్ నుండి తప్పుకోవడం అనేది అనుమతించబడుతుందని భావించే వారి అవిశ్వాసం, సత్యతిరస్కరము (కుఫ్ర్) మరియు అపమార్గం గురించిన ఆదేశము

రచన గౌరవనీయులైన షేఖ్
అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్

# بَيَانُ كُفْرِ وَضَلَالِ مَنْ زَعَمَ أَنَّهُ يَجُوزُ لِأَحَدٍ الخُرُوجُ مِنْ شَرِيعَةِ مُحَمَّدٍ ﷺ

# ఎవరికైనా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క షరీఅత్ నుండి తప్పుకోవడం అనేది అనుమతించబడుతుందని భావించే వారి అవిశ్వాసం, సత్యతిరస్కరము (కుఫ్ర్) మరియు అపమార్గం గురించిన ఆదేశము


لِسَمَاحَةِ الشَّيْخِ العَلَّامَةِ

عَبْدِ العَزِيزِ بْنِ عَبْدِ اللهِ بْنِ بَازٍ

رَحِمَهُ اللهُ

రచన గౌరవనీయులైన షేఖ్

అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

## పన్నెండవ సందేశము:

## ఎవరికైనా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క షరీఅత్ నుండి తప్పుకోవడం అనేది అనుమతించబడుతుందని భావించే వారి అవిశ్వాసం, సత్యతిరస్కరము (కుఫ్ర్) మరియు అపమార్గం గురించిన ఆదేశము

స్తుతులన్ని సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కే శోభిస్తాయి, అల్లాహ్ మనందరికీ ప్రవక్త అయిన ముహమ్మద్ పై, ఆయన కుటుంబముపై, ఆయన సహచరులందరిపై శుభాలను, శాంతిని వర్షింపజేయుగాక!

అమ్మాబాద్ : 1415 హిజ్రీ సంవత్సరం 5/6 తేదీతో, 5824 నంబర్ గల అష్ షర్ఖుల్ అవ్సత్ పత్రికలో ప్రచురించబడిన వ్యాసాన్ని నేను చూశాను, తనను అబ్దుల్ ఫతాహ్ అల్ హాయిక్ అని పిలుచుకున్న వ్యక్తి (తప్పు అర్థం) అనే శీర్షికతో దానిని రాశాడు.

ముఖ్యాంశం: ఇస్లాం ధర్మం నుండి స్పష్టంగా తెలిసిన విషయాన్ని, మరియు గ్రంథం మరియు ఏకాభిప్రాయం ద్వారా నిర్ధారించబడిన విషయాన్ని అతడు తిరస్కరించాడు - అదేమిటంటే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ప్రవక్తత్వం

ప్రజలందరి కొరకు అని. మరియు అతడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడు మరియు ఆయనకు విధేయత చూపడు, కానీ యూదుడిగానో లేదా క్రైస్తవుడిగానో ఉండి, అతడు సత్య ధర్మంలో ఉన్నాడని వాదించాడు. తరువాత విశ్వ ప్రభువైన పరమ పవిత్రుడు అల్లాహ్ యొక్క జ్ఞానంలో కుఫ్ర్ మరియు అవిధేయత చూపినవారిని శిక్షించడంలో ఆయనను అవమానించాడు, మరియు దానిని వ్యర్థంగా చూశాడు.

అతను షరీఅహ్ గ్రంథాలను వక్రీకరించాడు, వాటిని తగిన స్థానాల్లో ఉంచలేదు, తన ఇష్టానుసారం వాటిని వివరించాడు, మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సార్వత్రిక దౌత్యం గురించి మరియు ఆయన గురించి విని ఆయనను అనుసరించని వ్యక్తి సత్యతిరస్కారి (కాఫీర్) అని, మరియు ఇస్లాం తప్ప ఇతర ధర్మాన్ని అల్లాహ్ అంగీకరించడని స్పష్టంగా తెలియజేసే షరీఅహ్ ఆధారాలను, స్పష్టమైన గ్రంథాలను నిర్లక్ష్యం చేశాడు - అతడి మాటలతో అజ్ఞానులు మోసపోవడానికి. ఇలా చేయడం అనేది స్పష్టమైన అవిశ్వాసము (కుఫ్ర్), ఇస్లాం నుండి బహిష్కరిస్తుంది, ఇంకా పరమ పవిత్రుడైన అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల తిరస్కారం అని ఇది చదివిన జ్ఞానవంతులు మరియు విశ్వాసపరులు తెలుసుకుంటారు.

పాలకుడిపై ఉన్న విధి, బాధ్యత: అతనిని కోర్టుకు పంపించటం; అతనికి పశ్చాత్తాపం చేయించటం, మరియు పవిత్ర ధర్మశాస్త్రం ప్రకారం తీర్పు ఇవ్వటం.

పరమ పవిత్రుడు, మహోన్నతుడైన అల్లాహ్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సాధారణ సందేశాన్ని మరియు మానవులందరూ ఆయనను అనుసరించడం తప్పనిసరని స్పష్టంగా తెలియజేశాడు. మరియు ఇది ముస్లింలలో కొంచెం కూడా జ్ఞానం కలిగినవారికి తెలియని విషయమేమీ కాదు.

మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

﴿قُلۡ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ إِنِّي رَسُولُ ٱللَّهِ إِلَيۡكُمۡ جَمِيعًا ٱلَّذِي لَهُۥ مُلۡكُ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِۖ لَآ إِلَٰهَ إِلَّا هُوَ يُحۡيِۦ وَيُمِيتُۖ فَـَٔامِنُواْ بِٱللَّهِ وَرَسُولِهِ ٱلنَّبِيِّ ٱلۡأُمِّيِّ ٱلَّذِي يُؤۡمِنُ بِٱللَّهِ وَكَلِمَٰتِهِۦ وَٱتَّبِعُوهُ لَعَلَّكُمۡ تَهۡتَدُونَ ١٥٨﴾

(ఓ ముహమ్మద్!) వారిలో ఇలా అను: "మానవులారా! నిశ్చయంగా, నేను మీ అందరి వైపునకు (పంపబడిన) అల్లాహ్ యొక్క సందేశహరుడను. భూమ్యాకాశాల సామ్రాజ్యాధిపత్యం ఆయనదే. ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు; ఆయనే జీవన్మరణాలను ఇచ్చేవాడు. కావున అల్లాహ్ ను మరియు ఆయన సందశహరుడు నిరక్షరాస్యుడైన ఈ ప్రవక్తను విశ్వసించండి. అతను అల్లాహ్ ను మరియు ఆయన సందేశాలను విశ్వసిస్తాడు. అతనినే అనుసరించండి, అప్పుడే మీరు మార్గదర్శకత్వం పొందుతారు! [అల్ అల్ రాఫ్:158] మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿...وَأُوحِيَ إِلَيَّ هَٰذَا ٱلۡقُرۡءَانُ لِأُنذِرَكُم بِهِۦ وَمَنۢ بَلَغَۚ...﴾

...మరియు మిమ్మల్ని మరియు ఇది (ఈ సందేశం) అందిన

వారిని అందరినీ హెచ్చరించటానికి, ఈ ఖుర్ఆన్ నాపై అవతరింపజ జేయబడింది... [అల్ అన్'ఆమ్: 19] మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿قُلۡ إِن كُنتُمۡ تُحِبُّونَ ٱللَّهَ فَٱتَّبِعُونِي يُحۡبِبۡكُمُ ٱللَّهُ وَيَغۡفِرۡ لَكُمۡ ذُنُوبَكُمۡۚ وَٱللَّهُ غَفُورٞ رَّحِيمٞ ٣١﴾

(ఓ ప్రవక్తా!) ఇలా అను: "మీకు (నిజంగా) అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే మీరు నన్ను అనుసరించండి. (అప్పుడు) అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు మరియు మీ పాపాలను క్షమిస్తాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత. [ఆలి ఇమ్రాన్: 31] మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿وَمَن يَبۡتَغِ غَيۡرَ ٱلۡإِسۡلَٰمِ دِينٗا فَلَن يُقۡبَلَ مِنۡهُ وَهُوَ فِي ٱلۡأٓخِرَةِ مِنَ ٱلۡخَٰسِرِينَ ٨٥﴾

మరియు ఎవడైనా అల్లాహ్ కు విధేయత (ఇస్లాం) తప్ప ఇతర ధర్మాన్ని అవలంబించగోరితే అది ఏ మాత్రమూ స్వీకరించబడదు మరియు అతడు పరలోకంలో నష్టపడేవారిలో చేరుతాడు. [ఆలి ఇమ్రాన్: 85] మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿وَمَآ أَرۡسَلۡنَٰكَ إِلَّا كَآفَّةٗ لِّلنَّاسِ بَشِيرٗا وَنَذِيرٗا...﴾

మరియు (ఓ ముహమ్మద్!) మేము నిన్ను సర్వమానవులకు శుభవార్తనిచ్చే వానిగా మరియు హెచ్చరిక చేసేవానిగా మాత్రమే పంపాము... [సబా: 28] మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా

సెలవిచ్చాడు:

﴿وَمَآ أَرۡسَلۡنَٰكَ إِلَّا رَحۡمَةٗ لِّلۡعَٰلَمِينَ١٠٧﴾

మరియు మేము నిన్ను (ఓ ప్రవక్తా!) సర్వలోకాల వారి కొరకు కారుణ్యంగా మాత్రమే పంపాము. [అల్ అంబియా: 107] మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿...وَقُل لِّلَّذِينَ أُوتُواْ ٱلۡكِتَٰبَ وَٱلۡأُمِّيِّـۧنَ ءَأَسۡلَمۡتُمۡۚ فَإِنۡ أَسۡلَمُواْ فَقَدِ ٱهۡتَدَواْۖ وَّإِن تَوَلَّوۡاْ فَإِنَّمَا عَلَيۡكَ ٱلۡبَلَٰغُۗ وَٱللَّهُ بَصِيرُۢ بِٱلۡعِبَادِ﴾

మరియు గ్రంథ ప్రజలతో మరియు నిరక్షరాస్యులతో (చదువురాని అరబ్బులతో): "ఏమీ? మీరు కూడా విధేయులయ్యారా?" అని అడుగు. వారు విధేయులైతే సన్మార్గం పొందిన వారవుతారు. కాని ఒకవేళ వారు వెనుదిరిగితే, నీ బాధ్యత కేవలం సందేశాన్ని అందజేయటం మాత్రమే! మరియు అల్లాహ్ తన దాసులను కనిపెట్టుకొని ఉంటాడు. [ఆలె ఇమ్రాన్: 20] అల్లాహ్ సెలవిచ్చాడు:

﴿تَبَارَكَ ٱلَّذِي نَزَّلَ ٱلۡفُرۡقَانَ عَلَىٰ عَبۡدِهِۦ لِيَكُونَ لِلۡعَٰلَمِينَ نَذِيرًا١﴾

సర్వలోకాలకు హెచ్చరిక చేసేదిగా, ఈ గీటురాయిని (ఫుర్ఖాన్ ను) తన దాసునిపై క్రమక్రమంగా అవతరింపజేసిన ఆయన (అల్లాహ్) ఎంతో శుభదాయకుడు! [ఫుర్ఖాన్:1]

బుఖారి మరియు ముస్లిం: జాబిర్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు:

«أُعْطِيتُ خَمْسًا لَمْ يُعْطَهُنَّ أَحَدٌ قَبْلِي: نُصِرْتُ بِالرُّعْبِ مَسِيرَةَ شَهْرٍ، وَجُعِلَتْ لِيَ الْأَرْضُ مَسْجِدًا وَطَهُورًا، فَأَيُّمَا رَجُلٍ مِنْ أُمَّتِي أَدْرَكَتْهُ الصَّلَاةُ، فَلْيُصَلِّ، وَأُحِلَّتْ لِيَ الْمَغَانِمُ، وَلَمْ تُحَلَّ لِأَحَدٍ قَبْلِي، وَأُعْطِيتُ الشَّفَاعَةَ، وَكَانَ النَّبِيُّ يُبْعَثُ إِلَى قَوْمِهِ خَاصَّةً، وَبُعِثْتُ إِلَى النَّاسِ عَامَّةً».

'నాకు ఐదు విషయాలు ప్రత్యేకించి ప్రసాదించబడినాయి. అవి ఇంతకు ముందు గడిచిన ఏ ప్రవక్తకూ ఇవ్వబడలేదు: 1. ఒక నెల ప్రయాణ దూరమంత దూరం నుండే శత్రువులను భయాందోళనలకు గురిచేసి నాకు సహాయం చేయబడింది. 2. నా కోసం మొత్తం భూభాగం పరిశుభ్రమైనదిగా, నమాజుకు అనువుగా చేయబడింది, కాబట్టి నా సమాజానికి చెందిన వ్యక్తికి నమాజు సమయం అయినపుడు, అతడు నమాజు ఆచరించాలి. 3. యుద్ధ ప్రాప్తి సొమ్ము (గనీమత్) నాకు పూర్వం ఎవరికీ అది ధర్మసమ్మతం కానప్పటికీ, నా కోసం హలాల్ చేయబడింది. 4. నాకు సిఫారసు హక్కు ఇవ్వబడింది. 5. ప్రవక్తలు ఒక జాతి కోసం ప్రత్యేకించి పంపబడేవారు, కానీ నేను ప్రజలందరి కొరకు పంపబడ్డాను.'

మరియు ఇది మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సందేశం సమస్త మానవజాతికి వర్తించునని, మరియు ఇది మునుపటి అన్ని షరియత్ లను రద్దు చేసిందని స్పష్టంగా తెలియజేయబడింది. మరియు ఎవరైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడో మరియు ఆయనకు విధేయత చూపడో, వాడు సత్యతిరస్కారి (కాఫిర్) మరియు

అవిధేయుడు, శిక్షార్హుడు. మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿...وَمَن يَكۡفُرۡ بِهِۦ مِنَ ٱلۡأَحۡزَابِ فَٱلنَّارُ مَوۡعِدُهُۥ...﴾

మరియు దీనిని (ఖుర్ఆన్ ను) తిరస్కరించే తెగల వారి వాగ్దాన స్థలం నరకాగ్నియే! [హూద్: 17] మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿...فَلۡيَحۡذَرِ ٱلَّذِينَ يُخَالِفُونَ عَنۡ أَمۡرِهِۦٓ أَن تُصِيبَهُمۡ فِتۡنَةٌ أَوۡ يُصِيبَهُمۡ عَذَابٌ أَلِيمٌ﴾

...ప్రవక్త ఆజ్ఞను ఉల్లంఘించే వారు, తాము ఏదైనా ఆపదలో చిక్కుకు పోతారేమోననీ లేదా బాధాకరమైన శిక్షకు గురి చేయబడతారేమోనని భయపడాలి. [నూర్: 63] మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿وَمَن يَعۡصِ ٱللَّهَ وَرَسُولَهُۥ وَيَتَعَدَّ حُدُودَهُۥ يُدۡخِلۡهُ نَارًا خَٰلِدٗا فِيهَا وَلَهُۥ عَذَابٞ مُّهِينٞ ١٤﴾

మరియు ఎవడైతే, అల్లాహ్ కు మరియు ఆయన ప్రవక్తకు అవిధేయుడై, ఆయన నియమాలను ఉల్లంఘిస్తాడో! అలాంటి వాడు నరకాగ్నిలోకి త్రోయబడతాడు అందులో అతడు శాశ్వతంగా ఉంటాడు. మరియు అతడికి అవమానకరమైన శిక్ష ఉంటుంది. [నిసా: 14] మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿...وَمَن يَتَبَدَّلِ ٱلۡكُفۡرَ بِٱلۡإِيمَٰنِ فَقَدۡ ضَلَّ سَوَآءَ ٱلسَّبِيلِ﴾

మరియు ఎవడైతే, సత్యతిరస్కారాన్ని, విశ్వాసానికి బదులుగా స్వీకరిస్తాడో! నిశ్చయంగా, వాడే సరైన మార్గం నుండి తప్పిపోయిన వాడు. [అల్ బఖర: 108] ఈ అర్థంలో ఆయతులు చాలా ఉన్నాయి.

పరమ పవిత్రుడైన అల్లాహ్ తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు చూపవలసిన విధేయతను తన విధేయతతో అనుసంధానించి, ఇస్లాం తప్ప వేరే ధర్మాన్ని విశ్వసించినవాడు నష్టపోయినవాడని, అతని నుండి ఏ ఆచరణా మరియు ఏ పరిహారమూ ఆమోదించబడదని స్పష్టపరచాడు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿وَمَنْ يَبْتَغِ غَيْرَ الْإِسْلَامِ دِينًا فَلَنْ يُقْبَلَ مِنْهُ وَهُوَ فِي الْآخِرَةِ مِنَ الْخَاسِرِينَ ۝٨٥﴾

{మరియు ఎవడైనా అల్లాహ్ కు విధేయత (ఇస్లాం) తప్ప మరే ఇతర ధర్మాన్నైనా అవలంబించగోరితే అది ఏ మాత్రమూ స్వీకరించబడదు మరియు అతడు పరలోకంలో నష్టపోయేవారిలో చేరుతాడు.} [ఆలి ఇమ్రాన్: 85] మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿مَنْ يُطِعِ الرَّسُولَ فَقَدْ أَطَاعَ اللَّهَ...﴾

{ఎవడు ప్రవక్తకు విధేయత చూపుతాడో వాస్తవంగా అతడు అల్లాహ్ కు విధేయత చూపినట్లే.} [నిసా: 80] మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿قُلْ أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ فَإِنْ تَوَلَّوْا فَإِنَّمَا عَلَيْهِ مَا حُمِّلَ وَعَلَيْكُمْ مَا حُمِّلْتُمْ وَإِنْ تُطِيعُوهُ تَهْتَدُوا...﴾

{వారితో అను: "అల్లాహ్ కు విధేయులై ఉండండి మరియు సందేశహరుణ్ణి అనుసరించండి. కాని ఒకవేళ మీరు మరలిపోతే, అతనిపై (ప్రవక్తపై) విధించబడిన దాని బాధ్యత అతనిది; మరియు మీపై విధించబడిన దాని బాధ్యత మీది. మీరు అతనిని (ప్రవక్తను) అనుసరిస్తే మార్గదర్శకత్వం (తప్పక) పొందుతారు.} [నూర్: 54]

మరియు మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿إِنَّ الَّذِينَ كَفَرُوا مِنْ أَهْلِ الْكِتَابِ وَالْمُشْرِكِينَ فِي نَارِ جَهَنَّمَ خَالِدِينَ فِيهَا أُولَئِكَ هُمْ شَرُّ الْبَرِيَّةِ ۝٦﴾

{నిశ్చయంగా, సత్యతిరస్కారులైన గ్రంథప్రజలు మరియు బహుదైవారాధకులు నరకాగ్నిలోకి విసిరి వేయబడతారు. వారందులో శాశ్వతంగా ఉంటారు. ఇలాంటి వారే, సృష్టిలో అత్యంత నికృష్ట జీవులు.} [అల్ బయ్యిన: 6]

ఇమామ్ ముస్లిం రహిమహుల్లాహ్ తన సహీహ్ గ్రంథములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారని నమోదు చేసినారు:

«وَالَّذِي نَفْسِي بِيَدِهِ؛ لَا يَسْمَعُ بِي أَحَدٌ مِنْ هَذِهِ الْأُمَّةِ، يَهُودِيٌّ وَلَا نَصْرَانِيٌّ، ثُمَّ يَمُوتُ وَلَمْ يُؤْمِنْ بِالَّذِي أُرْسِلْتُ بِهِ؛ إِلَّا كَانَ مِنْ أَهْلِ النَّارِ».

ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో ఆయన సాక్షిగా, ఈ

సమాజంలోని యూదుడైనా లేదా క్రైస్తవుడైనా, నా గురించి విని కూడా, నేను ఏ సందేశముతో అయితే పంపబడినానో దానిని విశ్వసించకుండానే మరణిస్తే, అతడు తప్పకుండా నరకవాసులలో ఒకడు అవుతాడు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఆచరణల ద్వారా మరియు మాటల ద్వారా ఇస్లాం ధర్మంలో ప్రవేశించని వారి ధర్మం నిరర్థకమైనదని స్పష్టంగా తెలియజేశారు. ఆయన యూదులు మరియు క్రైస్తవులతో పాటు ఇతర అవిశ్వాసులతో కూడా యుద్ధం చేశారు మరియు వారిలో కొందరు జిజియా చెల్లించినప్పుడు స్వీకరించారు; తద్వారా మిగతా వారికి (ముస్లిమేతరులకు) ఇస్లాం పిలుపు చేరకుండా అడ్డుకోవడం లేదా వారిని ఇస్లాంలో ప్రవేశించకుండా భయపెట్టడం లేదా ఆపడం లేదా చంపడం వంటి భయాలు లేకుండా ఇస్లాంలో ప్రవేశించడానికి సులభతరం చేయడం జరిగింది.

బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖన, అబీ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: మేము మస్జిద్ లో ఉన్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటకు వచ్చి ఇలా పలికినారు:

«انْطَلِقُوا إِلَى يَهُودَ، فَخَرَجْنَا مَعَهُ حَتَّى جِئْنَا بَيْتَ الْمِدْرَاسِ، فَقَامَ النَّبِيُّ ﷺ، فَنَادَاهُمْ فَقَالَ :يَا مَعْشَرَ يَهُودَ، أَسْلِمُوا تَسْلَمُوا، فَقَالُوا: قَدْ بَلَّغْتَ يَا أَبَا الْقَاسِمِ، فَقَالَ لَهُمْ رَسُولُ اللَّهِ ﷺ: ذَلِكَ أُرِيدُ، أَسْلِمُوا تَسْلَمُوا، فَقَالُوا: قَدْ بَلَّغْتَ يَا أَبَا الْقَاسِمِ، فَقَالَ

لَهُمْ رَسُولُ اللَّهِ ﷺ: ذَلِكَ أُرِيدُ، ثُمَّ قَالَهَا الثَّالِثَةَ...».

«యూదుల వద్దకు వెళ్ళండి». అప్పుడు మేము ఆయనతో బయలుదేరి బైతుల్ మిద్-రాస్ వద్దకు చేరుకున్నాము. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి వారిని పిలిచారు: «ఓ యూదుల సమూహమా! ఇస్లాం స్వీకరించండి, మీరు సురక్షితంగా ఉంటారు». వారు: "ఓ అబూ అల్ - ఖాసిం, మీరు సందేశాన్ని అందించారు" అని అన్నారు. దానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం: «అదే నేను కోరుకుంటున్నాను, ఇస్లాం స్వీకరించండి, మీరు సురక్షితంగా ఉంటారు» అని అన్నారు. వారు మళ్ళీ: "ఓ అబూ అల్ - ఖాసిం, మీరు సందేశాన్ని అందించారు" అని అన్నారు. దానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం: «అదే నేను కోరుకుంటున్నాను» అని మూడోసారి అన్నారు. హదీథు

ముఖ్యమైనది: ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం యూదుల మిద్-రాస్ లోని ధార్మికుల ఇళ్ళ వద్దకు వెళ్లి, వారిని ఇస్లాం స్వీకరించమని ఆహ్వానించారు మరియు వారితో ఇలా అన్నారు: 'ఇస్లాం స్వీకరించండి, మీరు రక్షించబడతారు' అని పలుమార్లు పునరావృతం చేశారు.

అలాగే: ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ తన లేఖను హిర్కల్ కు పంపి, అతనిని ఇస్లాం వైపుకు ఆహ్వానించారు, మరియు అతను నిరాకరిస్తే, అతని నిరాకరణ కారణంగా ఇస్లాం

స్వీకరించని అతడి ప్రజల పాపం అతనిపై ఉంటుందని తెలియజేశారు. బుఖారీ మరియు ముస్లిం తమ సహీహ్ లలో నమోదు చేశారు, హిర్కల్ ప్రవక్త వ్రాసిన లేఖను తెప్పించి, దానిని చదివాడు, ఆ లేఖలో ఈ సందేశం ఉంది:

«بِسْمِ اللَّهِ الرَّحْمَنِ الرَّحِيمِ، مِنْ مُحَمَّدٍ رَسُولِ اللَّهِ إِلَى هِرَقْلَ عَظِيمِ الرُّومِ، سَلَامٌ عَلَى مَنِ اتَّبَعَ الْهُدَى، أَمَّا بَعْدُ: فَإِنِّي أَدْعُوكَ بِدِعَايَةِ الْإِسْلَامِ، أَسْلِمْ تَسْلَمْ، وَأَسْلِمْ يُؤْتِكَ اللَّهُ أَجْرَكَ مَرَّتَيْنِ، فَإِنْ تَوَلَّيْتَ، فَإِنَّ عَلَيْكَ إِثْمَ الْأَرِيسِيِّينَ وَ

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం! దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ తరుపు నుంచి 'రోమ్ చక్రవర్తి హిర్కల్' కు! అస్సలాము అలా మనిత్తబఅల్ హుదా (సన్మార్గంపై ఉన్నవారిపై శాంతి కురుయుగాక)! వ్రాయునది ఏమనగా-నిశ్చయంగా నేను మిమ్మల్ని ఇస్లాం వైపుకు ఆహ్వానిస్తున్నాను, ఇస్లాం స్వీకరించండి శాంతిని పొందుతారు, అల్లాహ్ మీకు రెండింతల పుణ్యాలను ప్రసాదిస్తాడు, ఒకవేళ మీరు నిరాకరిస్తే మీ ప్రజల పాపం కూడా మీపై ఉంటుంది,

﴿يَٰٓأَهۡلَ ٱلۡكِتَٰبِ تَعَالَوۡاْ إِلَىٰ كَلِمَةٖ سَوَآءِۭ بَيۡنَنَا وَبَيۡنَكُمۡ أَلَّا نَعۡبُدَ إِلَّا ٱللَّهَ وَلَا نُشۡرِكَ بِهِۦ شَيۡـٔٗا وَلَا يَتَّخِذَ بَعۡضُنَا بَعۡضًا أَرۡبَابٗا مِّن دُونِ ٱللَّهِۚ فَإِن تَوَلَّوۡاْ فَقُولُواْ ٱشۡهَدُواْ بِأَنَّا مُسۡلِمُونَ٦٤﴾

ఓ గ్రంథ ప్రజలారా! మాకూ మరియు మీకూ మధ్య ఉమ్మడిగా ఉన్న ధర్మ విషయం (ఉత్తరువు) వైపునకు రండి, అది ఏమిటంటే:

'మనం అల్లాహ్ తప్ప మరెవ్వరినీ ఆరాధించరాదు, ఆయనకు భాగస్వాములను ఎవ్వరినీ నిలబెట్టరాదు మరియు అల్లాహ్ తప్ప, మనవారిలో నుండి ఎవ్వరినీ ప్రభువులుగా చేసుకోరాదు." వారు (సమ్మతించక) తిరిగి పోతే: "మేము నిశ్చయంగా అల్లాహ్ కు విధేయులము (ముస్లింలము), దీనికి మీరు సాక్షులుగా ఉండండి." అని పలుకు. [ఆలి ఇమ్రాన్: 64]

తరువాత వారు తిరస్కరించి ఇస్లాంలో ప్రవేశించడానికి నిరాకరించినప్పుడు; ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఆయన సహాబాలు రదియల్లాహు అన్హుమ్ వారితో ధర్మపోరాటం జరిపారు, మరియు వారిపై జిజియా విధించారు.

అల్లాహ్ ముస్లిములను ప్రతి రోజు, ప్రతి నమాజులో, ప్రతి రకాతులో సంపూర్ణంగా అంగీకరించబడిన సన్మార్గమును, అంటే ఇస్లాం వైపు మార్గదర్శకం కొరకు వేడుకోమని అల్లాహ్ ఆదేశించాడు. ఇది వారి మార్గభ్రష్టతను మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మముతో రద్దు చేయబడిన అసత్య ధర్మముపై ఉన్నారని నిర్ధారించడానికి. ఇంకా, ముస్లింలు, అల్లాహ్ యొక్క ఆగ్రహానికి గురైన యూదులు మరియు వారి వంటి వారు, వారు తాము తప్పుడు మార్గంలో ఉన్నారని తెలిసినా దానిపై పట్టుబడి కొనసాగుతున్న మార్గానికి దూరంగా ఉంచమని వేడుకుంటారు, మార్గభ్రష్టులైన వారి మార్గం నుండి అతనిని దూరంగా ఉంచు, వారు సరియైన జ్ఞానము లేకుండానే ఆచరిస్తూ, తాము సత్యమార్గంలో ఉన్నామని భావిస్తారు, కానీ వారు మార్గభ్రష్టులైన మార్గంలో

ఉన్నారు. వారు క్రైస్తవులు మరియు ఇతర జాతుల వారు, వారు మార్గభ్రష్టత మరియు అజ్ఞానంతో ఆచరిస్తున్నారు. ముస్లిం ఈ విషయాలన్నింటిని ఖచ్చితంగా తెలుసుకోవాలి: ఇస్లాం తప్ప మిగతా అన్ని ధర్మాలు సత్యమైనవి కావు, ఇస్లాం తప్ప మరే విధంగా అల్లాహ్‌ను ఆరాధించేవారైనా, వారు మార్గభ్రష్టులు, తప్పుదారి పట్టినవారు, మరియు దీనిని నమ్మని వారు ముస్లింలలో ఉండరు. ఈ విషయానికి సంబంధించి ఖుర్ఆన్ మరియు సున్నతులలో అనేక ఆధారాలు ఉన్నాయి.

కాబట్టి, అబ్దుల్ ఫతాహ్ అనే ఈ వ్యాసకర్త తన తప్పును గుర్తించి, పశ్చాత్తాపాన్ని ప్రకటిస్తూ, పశ్చాత్తాప పడి, నిజమైన తౌబా చేయాలి. మరియు ఎవరైతే అల్లాహ్ యందు నిజమైన పశ్చాత్తాపంతో మరలుతాడో, అల్లాహ్ అతనిపై కరుణ చూపుతాడు; అల్లాహ్ సుభానహు వ తాలా యొక్క వాక్కు:

﴿...وَتُوبُوٓاْ إِلَى ٱللَّهِ جَمِيعًا أَيُّهَ ٱلْمُؤْمِنُونَ لَعَلَّكُمْ تُفْلِحُونَ﴾

మరియు ఓ విశ్వాసులారా! మీరందరూ కలసి అల్లాహ్ ను క్షమాపణకై వేడుకుంటే, మీరు సాఫల్యం పొందవచ్చు! [నూర్:31]

మరియు పరమ పరిశుద్ధుడైన ఆయన వాక్కు:

﴿وَٱلَّذِينَ لَا يَدْعُونَ مَعَ ٱللَّهِ إِلَٰهًا ءَاخَرَ وَلَا يَقْتُلُونَ ٱلنَّفْسَ ٱلَّتِي حَرَّمَ ٱللَّهُ إِلَّا بِٱلْحَقِّ وَلَا يَزْنُونَۚ وَمَن يَفْعَلْ ذَٰلِكَ يَلْقَ أَثَامًا ۝٦٨ يُضَٰعَفْ لَهُ ٱلْعَذَابُ يَوْمَ ٱلْقِيَٰمَةِ وَيَخْلُدْ فِيهِۦ مُهَانًا ۝٦٩ إِلَّا مَن تَابَ وَءَامَنَ وَعَمِلَ عَمَلًا صَٰلِحًا فَأُوْلَٰٓئِكَ يُبَدِّلُ ٱللَّهُ سَيِّـَٔاتِهِمْ حَسَنَٰتٍۗ وَكَانَ ٱللَّهُ غَفُورًا رَّحِيمًا ۝٧٠﴾

మరియు ఎవరైతే, అల్లాహ్ తో పాటు ఇతర దైవాలను ఆరాధించరో! మరియు అల్లాహ్ నిషేధించిన ఏ ప్రాణిని కూడ న్యాయానికి తప్ప చంపరో! మరియు వ్యభిచారానికి పాల్పబడరో. మరియు ఈ విధంగా చేసేవాడు (అవిధేయుడిగా ప్రవర్తించేవాడు) దాని ఫలితాన్ని తప్పక పొందుతాడు.

పునరుత్థాన దినం నాడు, అతనికి రెట్టింపు శిక్ష పడుతుంది మరియు అతడు అందులోనే అవమానంతో శాశ్వతంగా పడి ఉంటాడు69.

కాని, ఇక ఎవరైతే (తాము చేసిన పాపాలకు) పశ్చాత్తాప పడి, విశ్వసించి సత్కార్యాలు చేస్తారో! అలాంటి వారి పాపాలను అల్లాహ్ పుణ్యాలుగా మార్చుతాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణా ప్రదాత. [ఫుర్ఖాన్: 68-70] ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు:

«الإِسْلَامُ يَهْدِمُ مَا كَانَ قَبْلَهُ، وَالتَّوبَةُ تَهْدِمُ مَا كَانَ قَبْلَهَا».

ఇస్లాం మునుపటి పాపాలను తుడిచివేస్తుంది, మరియు తౌబా వెనుకటి పాపాలను తుడిచివేస్తుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు:

«التَّائِبُ مِنَ الذَّنْبِ كَمَنْ لَا ذَنْبَ لَهُ».

పాపం నుండి పశ్చాత్తాపం పడినవాడు, పాపం చేయనివాడితో సమానం.

ఈ అర్థంలో ఆయతులు మరియు హదీథులు చాలా ఉన్నాయి.

మరియు నేను అల్లాహ్ తో ఆయన మాకు సత్యమును సత్యముగా చూపించి, దాన్ని అనుసరించే భాగ్యమును కలిగించమని మరియు మాకు అసత్యమును అసత్యముగా చూపించి, దాని నుండి దూరంగా ఉండే భాగ్యమును కలిగించమని మరియు మాతో, వసీయతు వ్యాసం రచయిత అబ్దుల్ ఫతాహ్ తో మరియు ఇతర ముస్లింలందరితో నిజమైన తౌబా చేయించమని మరియు మమ్మల్ని, ముస్లింలందరిని విపత్తుల నుండి, కామక్రోధాల నుండి, షైతాన్ యొక్క ప్రలోభాల నుండి రక్షించమని అర్ధిస్తున్నాను. నిశ్చయంగా ఆయన మాత్రమే దీని కొరకు కార్యసాధకుడు మరియు దాని సామర్ధ్యం కలవాడు.

అల్లాహ్ మన ప్రవక్త అయిన ముహమ్మద్ పై, ఆయన కుటుంబముపై, ఆయన సహచరులపై, ప్రళయదినం వరకు చిత్తశుద్ధితో ఆయనను అనుసరించేవారిపై శుభాలను, శాంతిని కురిపించుగాక. (ఆమీన్)

❊❊❊

رئاسة الشؤون الدينية
بالمسجد الحرام والمسجد النبوي

# رسالة الحرمين

## ఉభయ పవిత్ర మస్జిదుల సందేశం

పవిత్ర మస్జిదు (మక్కా) మరియు ప్రవక్త మస్జిదు (మదీనా) సందర్శకుల కోసం
అనేక భాషలలో అందించబడుతున్న ఇస్లామీయ షరయీ మార్గదర్శక సమాచారం